# అరణ్యరోదన

మిత్ర



జనరల్ పర్చేజెస్ కోసం ఆబిడ్సులో జనతా బజారుకి వెళ్లాను.

కావలసిన వస్తువులు షోకేసులో పరిశీలిస్తుంటే—

"బాగున్నారా" అంటూ సన్నని గొంతుతో ఎవరో పలకరించినట్టు అనిపించి అటువైపు తిరిగాను.

ప్రక్కన కాంచన నిలబడి నా వైపు చూస్తోంది.

చూపులు కలవగ నే—

తల వంచుకుని తలంబ్రాలు పోసుకునే వారం

కాని—అలా జరగలేదు.

ఈ అయిదేళ్ళ కాలంలో ఆమెకు నేను గానీ నాకు ఆమె గానీ కనపడటం జరగలేదు.

"బాగున్నాను. మీరు ఎలా వున్నారు" అన్నాను నేను నేంచూపులు చూస్తూనే.

జీవితంలో ఆమెను "మీరు" అని మొదటి సారిగా సంభోదించాను,

"మీరు" అన్న శబ్దంలో నీవు పరాయి దానివి అన్న భావం ఇమిడి వుంది. ఆ

ధైర్యంగా సూటిగా నా ముఖంలోకి చూడలేక ఆమె తల దించుకుంది.

ఆమె ముఖంలోకి చూసే సాహసం లేక తప్పు చేసిన వాడిలా నేనూ ఆమె ముందు తల దించుకున్నాను.

అంతా సవ్యంగా జరిగివుంటె అయిదేళ్ల కిందట ఆమె, నేను ఒకరి ముందు ఒకరు

భావమే ఆమెను బాధించినట్టుంది— చివాలున తల ఎత్తి నా ముఖంలోకి చూసింది.

" ఇలా వున్నాను " అంది ఆమె తన ముఖంలో బలవంతాన చిరునవ్వు తెచ్చుకుని.

అప్పటికి ఇప్పటికి కాంచనలో చాలా మార్పు వచ్చింది. మానసికంగా ఎదిగినట్టు అనిపించింది.

"మీ నాన్నగారు బాగున్నారా" అన్నాను నేను ఆమె తండ్రి —రమణయ్యని గుర్తు తెచ్చుకుంటూ.

ఒకప్పుడు నేను అతడి చావు కోరేవాడివి.

"ఈ మధ్య బ్లడ్ ప్రెషర్ ఎక్కువ అయింది — అంత కులాసాగా లేరు" అంది కాంచన —

**దీర్ఘవ్యాధులకు ఉత్తమవైద్యం**

దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యంపొందలేనివారికి హెర్నియా, చర్మవ్యాధులకు పోష్టు ద్వారా వరి బీజం(బుడ్డ) ఇస్నోఫిలియా ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్)మూత్ర,స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును -రండి

**డా॥ దేవర**

3/1 బ్రాడీపేట, గుంటూరు. (A.P.)

**పవిత్ర రుద్రాక్ష**

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం తులసి పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు, శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్టమైన రాళ్ళు, లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి

**Shree Jagdamba Bhawan**
**(A. M.)** SONEPAT-131001

## కార్టూన్లు పంపేవారికి మనవి

కార్టూన్లతోపాటు స్వంత చిరునామాగల స్టాంపులు అతికించిన కవరుపెట్టి సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ—3 అన్న చిరునామాకి టపాలో పంపాలి వీటి పరిశీలనకు కనీసం 6 నుంచి 8 వారాలు పట్టవచ్చును. ఈలోగా, నేరుగా కాని, టపాలోగాని వీటిపై ఉత్తరప్రత్యుత్తరాలకు తావు ఉండదు. కార్టూన్లు 'టపా' లో పోయినా, దారితప్పిపోయినా సంపాదకునిబాధ్యత వుండదు. ప్రత్యేక సంచికలకు కార్టూన్లు పంపేవారు కవరుమీద ఆ సంచిక పేరు ఉదహరించాలి. ఈకార్టూన్లకి కూడా పై నిబంధనలు వర్తిస్తాయి.

—సం.

# అరణ్యరోదన

తండ్రి ఆరోగ్యం గురించి ఆందోళన చెందినట్టుగా లేదు ఆమె సమాధానం.

* * *

అసలు ఆ మాట కొస్తే అతని గురించి ఎవరూ బాధపడ నక్కరలేదు.

రమణయ్యకి మా నాన్నగారికి ఎక్కడో దూరపు బంధుత్వం వుంది. అప్పట్లో తరచూ మా ఇంటికి వచ్చేవాడు.

ఇరుకుటుంబాల వారిదీ ఒకేవూరు కాకపోయినా, పని మీద మా వూరు వస్తే మా నాన్నగారిని పలకరించకుండా వెళ్ళేవాడు కాదు.

మనిషి మంచివాడే కానీ అతని తత్వం అదోరకంగా వుండేది

ఎంతసేపూ తన కుటుంబం ఎంత గొప్పదో చెబుతూ వుండేవాడు తమ వంశ మర్యాద, తమ సాంప్రదాయం ఉన్నతమైనవని, అది అవతలి వారు ఎక్కడ మరిచిపోతారో అన్నట్టు మాటి మాటికీ ఏదో సందర్భంలో గుర్తుచేస్తూ వుండేవాడు.

అతనిలో గల ఆ గుణమే కొంప ముంచింది.

రమణయ్య కుటుంబం పెద్దది. నలుగురు ఆడపిల్లలు, ఒక్కడే కొడుకు.

తన తమ్ముడితో ఆస్తి పంచుకోగా తనకి మిగిలింది తక్కువ. ఆ తక్కువ ఆస్తితో ఇంత మందిని పోషించటం, అందునా తన వంశ గౌరవాల కోసం అదికంగా ఖర్చులు చేయటం వల్ల అప్పులు పాలు అయ్యాడు.

విచిత్రం ఏమంటె, ఈ విషయం అందరికీ తెలిసినా, ఎవరికీ తెలియదని రమణయ్య అపోహ పడుతూ వుండేవాడు.

కాలం గడుస్తుంటె ఆడపిల్లలు ఎదిగారు. వారితోపాటు అప్పులు కూడా పెరిగాయి.

ఆదాయం తగ్గిపోయింది — ఖర్చు పెరిగింది.

ఫలితం మరింత అప్పులు. అప్పులు గురించి పది మందికీ తెలిస్తే పరువు పోతుందని మరింతగా హోదా ప్రదర్శించటం.

ఆ రోజుల్లో అలా సాగించేవాడు.

సరిగ్గా ఆ కాలంలో —

నాకు జబల్‌పూరులో వుద్యోగం వచ్చింది.

వుద్యోగం వచ్చిన మరునాటి నుంచి పెళ్లి సంబంధాలు కూడా రాసాగాయి.

అయితే నేను వుద్యోగంలో ఇంకా స్థిరత్వం సాధించలేదు అందునా జబల్‌పూరు అంటె ఎంతో దూరంలో ఒంటరిగా వుంటున్నాను. అందువల్ల పెళ్ళికి నేను సిద్ధంగా లేను.

కానీ నా ఆలోచనలతో సంబంధం లేకుండా ఎందరో ఆడపెళ్లివారు వచ్చేవారు.

ఒకసారి నేను సెలవులో జబల్‌పూరు నుంచి ఇంటికి వచ్చిన సమయంలో —

రమణయ్య, ఆయన భార్య జానకమ్మ మా ఇంటికి వచ్చారు.

రమణయ్య తన మామూలు ధోరణిలో తన గొప్పతనం ఎంతప్రదర్శించినా, జానకమ్మ మాత్రం తమకూతురు కాంచనని పెళ్లి చేసుకోవలసిందిగా నన్ను బతిమి లాడింది

తమ కుటుంబం ఆర్థికంగా చితికిపోయిందని, ఈస్థితిలో పెద్దకట్నాలు ఇచ్చి నలుగురి కూతుళ్ళు పెళ్ళి చేయటం కష్టం కాబట్టి, కాంచన్ని పెళ్లి చేసుకొని తమని ఆదుకొమ్మని ప్రార్థించింది. అంతేకాక దిగజారిపోతున్న తమ కుటుంబ పరిస్థితి చెప్పుకుని కళ నీళ్ళు పెట్టుకుంది

ఆమె మొహం చూసిం తరువాత మరో సమాధానం చెప్పలేకపోయాను నేను ఇవాళ కాకపోతే, తరువాతఅయినా పెళ్ళిచేసుకోవాలి. అలాంటప్పుడు కాంచనని మాత్రం ఎందుకు చేసుకోకూడదు ?

కాంచనని పెళ్లిచేసుకుని జానకమ్మ గారిని ఆదుకోవటం కనీస ధర్మం అనిపించింది

కానీ ఉద్యోగంలో సెటిల్ అయి తెలుగు దేశంకి ట్రాన్సఫర్ అయ్యేవరకు పెళ్ళిచేసుకోవటం వీలుపడదని, అందుకు మరోరెండేళ్ళ కాలం గడువు కావాలని అడిగాను.

అన్నిటికీ సరే అంది ఆమె.

ఇందుకు నా తల్లి దండ్రులు కూడా అంగీకరించారు తిరిగి నేను జబల్‌పూరు వెళ్ళాను.

అయితే కాంచన ఎలాగూ నా కాబోయే భార్య అన్న ఆలోచనతో—

ఆమెకు చిన్నచిన్న వస్తువులు ప్రేమతో పంపే వాడిని. ఆమెకూడా తండ్రి తరఫున తానే నాకు లెటర్సు వ్రాసేది రోజులు గడుస్తుంటె మేమిద్దరం మానసికంగా దగ్గర కాసాగాము.

ఈ మధ్య కాలంలో ఓ విచిత్రం జరిగింది.

రమణయ్య గారి ఏకైక పుత్రుడు సారధి బి. ఏ పాసు అయి ఉద్యోగాన్వేషణలో ఉండేవాడు.

అయితే సారథి కూడా ఎంతసేపూ గొప్పలు పోతూ, తన వంశములోనూ, తనపుట్టుకలోనూ, తన తెలివితేటలలోనూ ప్రత్యేకత వున్నట్టు కబుర్లు చెబుతూ ఆ విద్యలో తండ్రికి తగిన తనయుడు అనిపించుకున్నాడు.

అతనకి చిన్నచిన్న ఉద్యోగావకాశాలు ఎన్ని వచ్చినా కాదని, పెద్దపెద్ద పదవులు తనని చూసి రావాలనుకునేవాడు

అలా ఉద్యోగాన్వేషణలో సారథి ఒకసారి కాంతారావు గారనే పెద్ద ఆఫీసరును కలుసుకున్నాడు.

ఆ కాంతారావు గారికి అందరూ ఆడపిల్లలేట

ఆయన తన వద్దకి ఉద్యోగంకోసం వచ్చిన వాళ్ళలో నచ్చిన వాడికి, తనకూతురును పెళ్లి చేసుకుంటే ఉద్యోగం వేయించేవాడట ఇక ఆయన అల్లుడికి ఇచ్చేకట్నం అదే

సారథి కూడా అలా ఆయన కూతురు మెడలో తాళికట్టి ఉద్యోగం తెచ్చుకున్నాడు.

కానీ, కొడుక్కి కట్నం రానందుకు ఒక ప్రక్క బాధ పడినా, పెద్ద ఆఫీసరుతో వియ్యం అందినందుకు, తద్వారా తన హోదా పెరిగినట్లు రమణయ్య మహా ఆనందించాడు.

అయితే ఆడవారి ఖర్చులు, మగవారి ఖర్చులు అన్నీ భరించి ఘనంగా పెళ్ళిచేసాడు. ఫలితంగా రమణయ్యకి మళ్ళీ అప్పులు.

* * *

"మీ అన్నయ్య ఎక్కడ వుంటున్నాడు" అన్నాను.

"ఇక్కడే సనత్ నగర్‌లో!'

"పిల్లలా— ?"

"ఇద్దరు ఒకబ్బాయి, ఒకమ్మాయి"

* * *

కాంచనకి నాకు ముఖాముఖిగా ఎక్కువ మాటలు లేకపోయినా, ఉత్తరాలద్వారా ఆమె నాకు మానసికంగా చాలా దగ్గరయింది

అప్పట్లో కాంచన హైస్కూలు చదువు ముగించి ఇంటి వద్ద ఖాళీగా వుండేది.

ఒక సారి ఆమె నాకు వ్రాసిన ఉత్తరం చివర పెన్నుతో ఫామలీ ప్లానింగ్ వారిబొమ్మ వేసి, 'మనకి ఇద్దరు పిల్లలు చాలు' అని తన అభిరుచి తెలిపింది.

* * *

"మరి మీకు పిల్లలు ఎంతమంది" అంది కాంచన. గొంతు ఎండిపోయినట్లు, మాటలు దిగమింగుతున్నట్టు, అడగకూడని మాటలు అడుగుతున్నట్టు ఏదోలావుంది ఆమె స్వరం.

నేను జవాబు చెప్ప కుండా రెండు అడుగులు వేసి కూల్‌డ్రింక్ కౌంటరు చేరుకున్నాను

ఆమె మౌనంగా నన్ను అనుసరించింది

రెండు "నోవా" అందుకుని ఒకటి ఆమెకు అందించాను.

ఆమె బాటిలు అందుకునే టప్పుడు తన చేతివేళ్ళు నన్ను తాకకుండా జాగ్రత్త పడింది.

"ఒక పాప" అని జవాబు చెప్పాను.

"పేరు ?"

"కాంచన" అన్నాను ఆమె ముఖంలోకి చూస్తూ. ఆ మాటవిని కాంచన క్షణకాలం నివ్వెరపోయింది.

బాటిలు కౌంటరు మీద పెట్టే నెపంతో ఆమె అటువైపు తిరిగి కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకుంది

నా పరిస్థితి అంతకంటె మెరుగ్గా లేదు.

* * *

సారథి పెళ్ళిరోజున—

పెళ్ళి అయిపోయింది.

భోజనాలు అయిపోయాయి.

కాంచనా, నేను అంత పెద్ద హాలులో చివరగా రెండుకుర్చీలు వేసుక్కూర్చున్నాము.

వేసవి! భుక్తాయాసం! దాహం!

నేను రెండు కూల్‌డ్రింక్సు తెచ్చి ఒకటి కాంచనకి అందించాను.

ఆమె నా వైపు చూస్తూ అజాగ్రత్తగా గొంతులో ఒకేసారి ఇంత చల్లటి పానీయం పంపుకుంది.

వెంటనే పొలమారి హైరాన పడింది.

అయిదు నిముషాలకి సర్దుకుంది.

"నా వైపు తరువాత చూడొచ్చు. ముందు బాటిలు గమనించు" అన్నాను నేను.

"రేపు తిరిగి మీరు జబల్‌పూరు వెళ్లి పోతారు" అంది కాంచన దిగులుగా.

"ఇంకొక సంవత్సర కాలం ఓపిక పడితే ఇటువైపుకి ట్రాన్సుఫరు అవుతుంది. తరువాత ఎప్పటికీ నీ ముందే వుంటాగా" అన్నాను.

అయితే సంవత్సర కాలంలో అనేకమైన మార్పులు వచ్చాయి.


సారధికి వుద్యోగం రావటంతో రమణయ్యకి ఆర్థిక ఇబ్బందులు తీరసాగాయి.

అంతేకాక, కాంతారావుగారి బంధుత్వంతో తన అంతస్తు, హోదా పెరిగినట్టు భావించి, గతంలోకంటె ఇప్పుడు మరింత డాంబికం ప్రదర్శించసాగాడు.

ఇది ఇలా వుండగా –

పూర్వ పరిచయం వల్లనో, రమణయ్యగారు–నాకు కాబోయే మామగారు అనో, నేను రమణ్యగారికి అనేక విషయాలలో చేదోడు వాదోడుగా వుంటూ వచ్చాను.

సారథి వుద్యోగరీత్యా పైవూరు వెళ్లటంతో, రమణయ్య అనారోగ్యంగా వున్నప్పుడు, నేను సెలవులలో స్వంత వూరు రావటం జరిగితే, వారి ఇంటి పనులు, పై పనులు నేనే స్వయంగా చేయసాగాను.



## కూరగాయలతో చిట్కాలు !

* కాకరకాయ రక్తవృద్ధికి, పథ్యానికి వుపయోగపడుతుంది.

* బంగాళాదుంపల్లో గుడ్డు వల్ల లభించేటంత కేలరీలశక్తి లభిస్తుంది

* వంకాయలాంటి పీచులేని కూరలు అల్సర్లు వున్నవారికి బాగా పని చేస్తాయి.

* చర్మం ఆరోగ్యంగా వుండడానికి పచ్చి కూరలు చాలా అవసరం.

* వుబ్బసం వున్నవాళ్లకి శ్లేష్మాన్ని ఎక్కువ రానీయకుండా చేమదుంప కాపాడుతుంది.

* మూత్ర వ్యాధులకు, గుండె నీరసానికి బెండకాయ మంచిది.

* దుంపలు, కాయగూరలు వండుకునే టప్పుడు నీరు వార్చకుండా తింటే వాటిలో వున్న విటమిన్లు, పోషక పదార్థాలు మన శరీరానికి రక్షణ నిస్తాయి.

* చేమదుంప, కందదుంప కలిపితింటే కీళ్ళనొప్పులు, పోట్లు తగ్గుతాయి.

* లేత ఆనపకాయ రసం మర్దనచేసే అరికాళ్ళ మంటలు, అరచేతుల మంటలు తగ్గుతాయి.

* విటమిన్ 'ఏ' లోపం వున్నవారు క్యారెట్,తోటకూర తింటే మంచిది

* దొండకాయ కూర వండుకునే టప్పుడు, ఆ ముక్కల్లో వుప్పు వేసి గట్టిగా పిండేస్తే అందులో జిగురుగా వున్న ద్రవం పోతుంది. ఆ ద్రవం పోయిన కూర వంటికి మంచిది.

– సేకరణ : డి. సుధాలహరి

## అరణ్యరోదన

అయితే నేను కేవలం నా సన్నిహిత కుటుంబానికి సహాయపడుతున్నట్టు భావించే వాడిని కానీ ఆ ఇంటికి కాబోయే అల్లుడినని దర్జాపోయే వాడిని కాదు.

రమణయ్య నా ఆంతర్యం గ్రహించకపోగా తనకి నే నొక ఇంటి నౌకరుగా అగుపించ సాగాను.

అల్లుడంటె అందనంత ఎత్తులో కూర్చుని, హోదా ప్రదర్శిస్తూ వుంటేనే అల్లుడు కానీ, ఇంట్లోనూ పొలంలోనూ తిరుగుతూవుండేవాడు అల్లుడెలా అవుతాడు?

క్రమంగా ఆయనకి నాలో అల్లుడి లక్షణాల కంటె ఇంటి నౌకరు లక్షణాలు కనపడసాగాయి.

అందుకు తగినట్లు కాంతారావుగారి అధికార హోదా తనే అందిపుచ్చుకుని, వూళ్లోవారి చెప్పుడు మాటలు విని, తన కూతుళ్ళకి ఎంతో పెద్ద ఎత్తున చాలా మంచి సంబంధాలు తీసుకురాగలననే నిర్ణయానికి వచ్చాడు

నేను జబల్‌పూరు నుంచి తిరిగి వచ్చి పెళ్లికి ముహూర్తం పెట్టించమని కబురు పెడితే– అనవసరమైన జాప్యం చేయటం మొదలుపెట్టాడు

ఒకరోజున నేను స్వయంగా రమణయ్య దగ్గిరకు వెళ్లి అడిగితే - నన్ను వదిలించు కోవటం కోసం అనేక దుర్భాషలాడాడు. నేను గట్టిగా మాట్లాడేసరికి –

"నా పిల్లలు ముత్యాలు, నీ కంటె ఎన్నో రెట్లు గొప్ప సంబంధాలు తెచ్చి మా అమ్మాయిల పెళ్ళిళ్లు చేస్తాను – అసలు నీకు వేరే ఎక్కడా దిక్కులేక మా అమ్మాయి కోసం పాకులాడుతున్నావు" అని పదిమంది ముందు నన్ను అవమాన పరిచాడు

అయితే నేను అవమానం పొందినప్పటికీ, ఆయన మానసిక స్థితిని అర్థం చేసుకో సాగాను.

కేవలం డాబు దర్పంతో, కాంతారావుగారి బంధుత్వం వల్ల వచ్చిన గొప్పతనంతో, కనపడిన ప్రతివాడిని, నా ముందు నువ్వు ఎంత? అనే స్థితికి దిగజారిపోయాడు.

పరిస్థితి చెయ్యిజారి పోయింది.

అయినా ధైర్యం కోల్పోక –

"మనం వెళ్లిపోయి పెళ్లి చేసుకుందాం. ఎవరూ మనలను నేరు చెయ్యలేరు. పద" అన్నాను కాంచనతో ఒంటరిగా

"మిమ్మలను కాదంటున్నందుకు క్షమించండి నేను మీతో వచ్చెయ్యటంతో, మన పెళ్లి జరుగుతుంది కానీ నన్ను కని పెంచిన నా తండ్రి పరువు, ప్రతిష్ట పాడు అయిపోయాయని మంచం పట్టవచ్చు. అసలు మా వంశానికి ఇదొక మచ్చగా తయారు అయి, మా చెల్లెళ్ల పెళ్లికి అంతరాయం కలిగించ వచ్చు నన్ను క్షమించండి. మా నాన్న పెళ్లి జరిపించితె మీలో రావటానికి నేను సిద్ధమే. కానీ మరోలా కాదు" అంది కాంచన దృఢంగా.

*　　*　　*

ఆ తరువాత నా మనసు వికలం అయిపోయింది.

"ఒక మామూలు ఆడపిల్ల కోసం ఇంత దిగులు పడటం ఏమిటి? అంత మాటలు అన్న తరువాత ఇంకా ఆ పిల్ల కావాలంటా వేమిటి నువ్వు మగవాడివి. వాళ్లకు లేని బాధ నీకు ఎందుకు?' అని మా వాళ్లు నాకు వేరే పెళ్లి పయత్నాలు మొదలు పెట్టారు.

నాకు ఇది ఒక ఛాలెంజి అనిపించి పెళ్లికి ఒప్పుకున్నాను

*　　*　　*

"ఇప్పుడు మీరు మీ అన్నయ్యతో వుంటున్నారా" అన్నాను కాంచనతో.

"కాదు విడిగా వుంటున్నాము"

"అలా ఎందుకు ?"

"అన్నయ్య భార్య మాటలు విని, మా ఇంటికి డబ్బు పంపటం మానేసాడు. ఇల్లు గడవటం కష్టం అయిపోయింది మా నాన్న గారు జబ్బు మనిషి అయిపోయారు. బోలెడంత ఖర్చు ఇక్కడ నాకో ఉద్యోగం దొరికింది నేనే ప్రతినెలా కొంత డబ్బు ఇంటికి పంపుతున్నాను" అంది ఆమె నిర్వికారంగా

కౌంటరులో డబ్బు ఇచ్చి, ఒక బిస్కెట్ పాకెట్ కొని, "మీ పాపకు ఇవ్వండి" అంటూ నా చేతికి అందించి, తను గబగబా నడిచి, తిరిగి నా వైపు చూడకుండా కాంచన వెళ్లిపోయింది.

"ఒకసారి మా ఇంటికి రండి" అని నేను అనలేక పోయాను.

తను ఎక్కడ వుండేదీ ఆమె కూడా చెప్పలేదు ●